: సుందరకాండ పఠనం - కార్యక్రమ ప్రారంభంలో.... : (30.09.2020)

పల్లవి : కొండలలో నెలకొన్న కోనేటి రాయడు వాడు
కొండలంతవరములు గుప్పెడు వాడు ॥కొండ॥

చరణం : కుమ్మరదాసుడైనకురువరతినంబి
ఇమ్మన్నవరములెల్ల నిచ్చినవాడు
దొమ్ములుసేసినయట్టి తొండమాంజక్కురవర్తి
రమ్మన్న చోటికి వచ్చి నమ్మినవాడు ॥కొండ॥

చరణం : అచ్చపువేడుకతో అనంతాళువారికి
ముచ్చిలి వెట్టికి మన్ను మోచినవాడు
మచ్చిక దొలక తిరుమలనంబితోడుత
నిచ్చనిచ్చ మాటలాడి నచ్చినవాడు ॥కొండ॥

చరణం : కంచిలోన నుండ తిరుకచ్చినంబిమీద కరు
ణించితనయెడకు రప్పించినవాడు
యెంచ నెక్కుడైన వేంకటేశుడు మనలకు
మంచివాడై కరుణ పాలించినవాడు ॥కొండ॥

- - -